ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 31.08.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా నిర్మించిన హైదరాబాద్ లోని మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

2. అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థలో తొలి మైలురాయిని పూర్తి చేసినందుకు తెలంగాణకు 175 కోట్ల రూపాయల ప్రోత్సాహకాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

3. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫర్టిలిటీ , ఐవీఎఫ్ సేవలను విస్తరించాలని వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

4. మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో ఉన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను స్థానిక ఎంపీ డీకే అరుణతో కలిసి పరిశీలించారు.

**రేవంత్**

హైదరాబాద్ లోని మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిసేపటి క్రితం ప్రారంభించారు. 52 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ వంతెన , మూసీలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేలా రూపొందించారు. దీంతో

అంబర్‌పేట, మూసారాంబాగ్ మధ్య రాకపోకలు మరింత మెరుగుపడనున్నాయి.  అనంతరం అంబర్ పేటలో జరుగుతున్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు.

బైట్ ... రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

డెస్క్

**తుమ్మల**

అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థలో తొలి మైలురాయిని పూర్తి చేసినందుకు తెలంగాణకు 175 కోట్ల రూపాయల ప్రోత్సాహకాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ ఈరోజు జారీ చేసిన లేఖలో , రాష్ట్రం నిర్దేశిత ప్రమాణాలు పూర్తి చేసిందని పేర్కొంది.

డెస్క్

**దామోదర**

రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫర్టిలిటీ , ఐవీఎఫ్ సేవలను విస్తరించాలని వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సమీక్ష నిర్వహించిన మంత్రి, గాంధీ, పేట్లబుర్జు ఐవీఎఫ్ సెంటర్లలో ఇప్పటివరకు 39 వేల 802 మందికి సేవలు అందించినట్లు తెలుసుకున్నారు.

Desk

**కిషన్ రెడ్డి**

మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో ఉన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను  స్థానిక ఎంపీ డీకే అరుణతో కలిసి పరిశీలించారు.  ఈరోజు ఉదయం జోగులాంబ గద్వాల రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను కూడా కేంద్రమంత్రి పరిశీలించారు.

డెస్క్

**బండి సంజయ్**

కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దబోతున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. 45వ డివిజన్ మంకమ్మతోటలో 70 లక్షల రూపాయల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు.

పిటిసి, కరీంనగర్

**పోస్టల్**

తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు హైదరాబాద్‌లో రెండో అఖిల భారత పోస్టల్ పారా బ్యాడ్మింటన్ , పారా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డీఎస్‌వీఆర్ మూర్తి తెలిపారు.

బైట్ ... డీఎస్‌వీఆర్ మూర్తి

డెస్క్

**బీఆర్ఈ**

దేశంలో ఇప్పటికే 300 గిగావాట్లకు పైగా శిలాజ రహిత విద్యుత్ సామర్థ్యం సాధించామని , 2030 నాటికి 500 గిగావాట్ల లక్ష్యంగా పనిచేస్తున్నామని MNRE జాయింట్ సెక్రటరీ అనుపమ్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్‌లో జరిగిన 'బీఆర్ఈ సమ్మిట్ 2026 రోడ్‌షో'లో ఆయన మాట్లాడుతూ ... తెలంగాణ ఇప్పటికే 8 గిగావాట్లకు పైగా పునరుత్పాదక ఇంధన సామర్థ్యంతో ముందంజలో ఉందన్నారు. నవంబర్ 2 నుంచి 5 తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న 'భారత్ ఆర్ఈ సమ్మిట్ , ఎక్స్ పో'కు ముందస్తు ప్రచారంగా ఈ రోడ్‌షో నిర్వహించారు.

డెస్క్

**దూబే**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అల్పన దూబే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు.

డెస్క్

**పొన్నం**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

డెస్క్

**ఆది శ్రీనివాస్**

ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం సంతోషమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పిటిసి, సిరిసిల్ల

**హరీష్**

రాష్ట్రంలో మహిళల భద్రతపై ప్రభుత్వ తీరును బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు తీవ్రంగా ఆక్షేపించారు. గురుకులంలో చదివి నర్సుగా సేవలందిస్తున్న యువతి తుక్కుగూడలో దారుణ హత్యకు గురికావడంపై ఆయన స్పందిస్తూ , హత్యానంతరం అత్యాచారం జరిగినట్లు వార్తలు రావడం ఆందోళనకరమన్నారు.

డెస్క్

**టాస్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ( TOSS) ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును పొడిగించింది. 2026-27 విద్యా సంవత్సరానికి నిర్దేశిత ఫీజుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణను సెప్టెంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు టీవోఎస్ఎస్ డైరెక్టర్ కె.లింగయ్య తెలిపారు.

డెస్క్

**గణేష్**

గణేష్ ఉత్సవాలు 2026 సన్నాహాలపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు , హైదరాబాద్ నగర పోలీసులు, జలమండలి, హెచ్ఎండీఏ, హైడ్రా, విద్యుత్ శాఖలతో పాటు పలు విభాగాల అధికారులతో జీహెచ్ఎంసీ కమిషనర్ ఈ సమావేశం నిర్వహించారు.

Desk

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

పీఎన్

**కమిటీలు**

శాసన మండలి కమిటీల ప్రారంభ సమావేశం ఈరోజు శాసన పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పాల్గొన్న ఈ భేటీలో అంచనాల కమిటీ , వన్యప్రాణులు-పర్యావరణ కమిటీ , సౌకర్యాల కమిటీ, గ్రంథాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులకు స్వాగతం పలికారు.

డెస్క్

**బస్‌స్టాప్ ప్రారంభం**

యాదాద్రి భువనగిరి జిల్లా , వంగపల్లిలో ఏర్పాటు చేసిన పర్మినెంట్ బస్‌స్టాప్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అన్నారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

**వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు**

రాష్ట్ర  వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆసిఫాబాద్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ సంఘం అధ్యక్షుడు అలీఫ్ బిన్ అహ్మద్ డిమాండ్ చేశారు.

పిటిసి, ఆసిఫాబాద్